తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
11 జనవరి 2026
పేజీలు : 08



# ఊటీ, కొడైకెనాల్‌కు దీటుగా ములుగు అడవి అందాలు

- బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్,అడవి లో సఫారీ సేవలు ప్రారంభం
- పచ్చని అడవి అందాల వ్యూ పాయింట్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు బ్యూరో/ ఏటూరునాగారం, జనవరి10(జనం సాక్షి):** తాడ్వాయి మండలం పరిధి లోని జలగలంచ వాగు ప్రాంతంలో అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పచ్చని అడవి అందాల వ్యూ పాయింట్ రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ప్రారంబిం చారు. పర్యాటకులు ఎక్కడికో వెళ్ళి పర్యటించి పట్టణ ప్రాంతాల్లో కలుషిత వాతావరణంలో గడిపే బదులు ములుగు జిల్లా పచ్చని అడవి అందాల పర్యాటక ప్రదేశం అని కుటుంబ సమేతంగా సరదాగా గడుపుతూ ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుకుంటూ ఆరోగ్యవంతమైన పర్యటన చేసుకునే విధంగా ములుగు జిల్లా స్వాగతం పలుకుతుందని మంత్రి సీతక్క అన్నారు.

వార్త మెయిన్ 7లో



# ఖబర్దార్ రామకృష్ణయ్యా! నీ ఇల్లును ముట్టడిస్తాం

- జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట
- మంత్రిపై తప్పుడు అసత్యపు ఆరోపణలు చేస్తే తెలంగాణ రాష్ట్రం నుండి బహిష్కరిస్తాం : అక్బర్ ఖాన్



**మహదేవపూర్ జనవరి 10 (జనంసాక్షి) :** మంత్రి శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు చేస్తే నీ ఇల్లును ముట్టడిస్తాం. తెలంగాణ రాష్ట్ర నుండి బహిష్కరిస్తాం. జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ ప్రెస్ మీట్ లో మాట్లాడినారు. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ కృష్ణయ్య నీవు బీసీ సంఘానికి నాయకుడు అయితే కావచ్చు కానీ నీవు ఒక సభ్యత సంస్కారంతో మాట్లాడు నేర్చుకోవాలని మా మచ్చలేని నాయకుడైన శ్రీధర్ బాబు మీద అవాకులు చివాకులు తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని మహదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి ప్రెస్మీట్లో జిల్లా గ్రంథలయ చైర్మన్ కోట రాజబాబు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ. హైదరాబాద్ ప్రెస్ మీట్ లో ఏం రామకృష్ణయ్య నిన్ను హెచ్చరిస్తున్నాం మా మచ్చలేని నాయకుడైన మంత్రి శ్రీధర్ బాబు పై తప్పుడు అసత్యపుహరూపణలు చేస్తే ఊరుకునేది లేదని రామకృష్ణయ్య నీవు ఎప్పుడైనా మంథని కి వచ్చినవా. మంతి నీళ్లు తిరిగావా అసలు నువ్వు ఏ పార్టీకి చెందిన నాయకుడివి పిట్టెల ధోరల తిరుగుతూ మంత్రిపై నీవు అసత్యపు ఆరోపణలు చేస్తే మేము నీకు తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. అలాగే కాటారం.మహదేవపూర్. ప్రాంతంలో అవగాహన లేని నీకు ఇక్కడ ఎవడో చెబితే నీవు అవగాహన లేకుండా మాట్లాడుతున్నావు ఒక్కసారి నీవు పెద్ద మనసుతో ఆత్మ విమర్శ చేసుకోవాలని 2018 సంవత్సరము గత ప్రభుత్వములోనే కాలేశ్వరంలో రెడ్డి గాండ్ల కులస్తులు బీసీ సర్టిఫికెట్ తీసుకున్నారు కానీ ఇప్పుడు రేగొండ మండలంలో బీసీ సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది. ఎలాంటి సంబంధం లేని శ్రీధర్ బాబు పై అసత్యపు ఆరోపణలు చేస్తున్నావు. ఎవరొ చిల్లర గాళ్లు చెప్పిన మాటలు మిగతా 8లో..

# కొత్తకొండ వీరన్న కల్యాణం కమనీయం

- పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన దేవదాయ శాఖ సహాయ కమిషనర్ రామాల సునీత,ఈవో కిషన్‌రావు



**భీమదేవరపల్లి, జనవరి 10 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి కల్యాణం శనివారం వేదపండితుల వేదమంత్రాల నడుమ కన్నుల పండువగా జరిగింది. ఈ కల్యాణానికి దేవదాయ శాఖ సహాయ కమిషనర్ రామాల సునీత పట్టువస్త్రాలు సమర్పించగా,ఆలయ కార్యనిర్వహణ అధికారి కిషన్‌రావు తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణంతో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో అంకురార్పణ,ధ్వజారోహణ, స్వామివారికి రుద్రాభిషేకం, గవ్యాంతం, నిత్యోపాసన, నిత్యహెూమం, వాస్తుపూజ, వాస్తుహెూమం, వాస్తుబలి, ఉపనిషత్ పారాయణం, ప్రదోషకాల పూజ, గణపతి పూజ వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తుల సమక్షంలో పల్లకీలో ఊరేగించారు. స్వామి కల్యాణం సందర్భంగా వీరభద్రస్వామి పక్షాన ప్రధాన అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు,వినయ్‌శర్మ, శివకుమార్,రమేష్, శ్రీకాంత్,శరత్‌చంద్రలు భద్రకాళి సమేతులైన వీరభద్రస్వామి భద్రకాళి అమ్మవార్లకు జీలకరబెల్లం పెట్టి కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం మాంగళ్యధారణ, అక్షతరోపణ, దివ్యనీరాజనం, మంత్రపుష్పం, మహాదాశీర్వ చనం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి పులకించిపోయారు. ఆలయ ఈవో కిషన్‌రావు,ఆలయ చైర్మన్ బొజ్జపురి అశోక్ ముఖర్జీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ముల్కనూర్, వంగర ఎస్ఐలు రాజు, దివ్యలతో పాటు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మిగతా 8లో..

# కాంగ్రెస్ నాయకునిపై చర్యలు తీసుకోవాలి



**బెల్లంపల్లి, జనవరి 9, (జనంసాక్షి)**బెల్లంపల్లిలో ఎన్టీవీ రిపోర్టర్ రమేష్ పై కాంగ్రెస్ నాయకుడు కారుకూరి రామచందర్ బూతులు తిట్టి, బెదిరింపులకు పాల్పడ్డాడని అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి జర్నలిస్టులు శుక్రవారం నల్ల బ్యాడ్జిలతో ఆందోళన చేశారు. రిపోర్టర్ రమేష్ పై దుర్భాషలాడీ చంపుతానని బెదిరింపులపై జర్నలిస్టులు భగ్గుమన్నారు. బెల్లంపల్లి కాంటా అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. రిపోర్టర్ రమేష్ పై దాదాగిరి చేసిన కారుకూరి రామచందర్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన రాంచందర్ బేషరతుగా రిపోర్టర్ రమేష్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకుల గుండాయిజం నశించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని చేసిన నినాదాలు హోరెత్తాయి. బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పులియాల రాజు, ఉపాధ్యక్షుడు కోల వెంకటేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్న కాంగ్రెస్ నాయకుల గుండాయిజానాన్ని సహించమని హెచ్చరించారు. జర్నలిస్టులపై అనుచితంగా ప్రవర్తించిన రామచందర్ పై కాంగ్రెస్ అధిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి జర్నలిస్టులు వికాస్ యాదవ్, అందుగుల రమేష్, కల్వల ప్రతాప్, బడుగు శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, గరిగే వేణుగోపాల్, మేకల భీమన్న, రాధాకృష్ణ, నగరం నిరంజన్, దాసరి శ్రీనివాస్, కృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో సెయింట్ థెరిస్సా విద్యార్థికి ప్రథమ స్థానం



**ఆత్మకూర్, జనవరి 10 (జనం సాక్షి):**ఆత్మకూరు మండల కేంద్రం లోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో చదువుతున్న విద్యార్థి మిరియాల చరణ్ ,కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి ప్రతిభ చాటాడు. మిరియాల చరణ్ తన గైడ్ టీచర్ సనిష్ కె. సజీవ్ మార్గదర్శకత్వంలో "ఇన్-హోమ్ వేస్ట్ అవాయిడ్ బకెట్ కంపోస్ట్ మేకర్" అనే వినూత్న ప్రాజెక్టును ప్రదర్శించాడు. గృహ వ్యర్థాలను తగ్గిస్తూ, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే ఈ ప్రాజెక్ట్ న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుని మొదటి బహుమతిని పొందారు. ఈ సందర్భంగా విద్యార్థి మిరియాల చరణ్‌ను సెంట్ థెరిస్సా పాఠశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జాయిస్, గైడ్ టీచర్ సనిష్ కె. సజీవ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలో పాఠశాలకు ఖ్యాతి తీసుకురావడంతో విద్యార్థి ప్రతిభపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

# తాటిపల్లి గ్రామంలో గ్రామ సభ

**కౌటాల జనవరి 09 జనం సాక్షి** గ్రామంలోని పలు సమస్యల పై గ్రామ సభ నిర్వహించారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తాటిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ బడగే సంతోష్ అధ్యక్షతన శుక్రవారం గ్రామ సభ సమావేశం నిర్వహించారు. పలు అభివృధి పనుల నిమిత్తం ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. వివిధ పనులకు ఎస్ డి ఎఫ్ కింద నిధులు కింద మంజూరు చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్ ను గ్రామ సభ లో సర్పంచ్ సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో ఉప సర్పంచ్ కేశవ్,వార్డ్ సభ్యులు,పాటు జి పి ఓ సమ్మయ్య, ఫారెస్ట్ అధికారి తులసిరాం,ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడీ టీచర్స్, హెడ్ మాస్టర్ లు, ఐకేపీ సిబ్బంది తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఆరోగ్య ఉపకేంద్రంలో రెండో ఏఎన్ఎం నియమించాలి

## ఎన్‌హెచ్ఆర్‌సి బృందం



**నేరడిగొండ జనవరి10(జనంసాక్షి):**మండలంలోని గుత్పాలఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో ఖాళీగా ఉన్న రెండో ఏఎన్ఎం (నర్సు) పోస్టును తక్షణమే భర్తీ చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సి) ఆదిలాబాద్ జిల్లా బృందం గ్రామస్తులు డిమాండ్ చేశారు. శనివారం నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో సూపర్వైజర్ స్వర్ణలతకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఆర్‌సి ఆదిలాబాద్ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ మాట్లాడుతూ గుత్పాల ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో మొత్తం తొమ్మిది గ్రామాలు ఉండగా,గతంలో ఇద్దరు ఏఎన్ఎంలు విధులు నిర్వహించేవారని తెలిపారు. ఇటీవల ఒక ఏఎన్ఎంను మండల కేంద్రానికి బదిలీ చేయడంతో ప్రస్తుతం ఒక్క నర్సుతోనే వైద్య సేవలు అందించాల్సి వస్తోందన్నారు. దీంతో గర్భిణీలు బాలింతలు చిన్నారులు వృద్ధులు సాధారణ రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంట ున్నారనిఉపకేంద్రానికి వచ్చే రోగులకు అత్యవసర చికిత్స అందడం లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా గర్భిణీల పరీక్షలు,టీకాల కార్యక్ర మాలు, ప్రసవానంతర సేవలు సక్రమంగా జరగడం లేదని తెలిపారు. ఖాళీగా ఉన్న రెండో ఏఎన్ఎం పోస్టును వెంటనే భర్తీ చేయాలి. తొమ్మిది గ్రామాల ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి. గుత్పాల ఆరోగ్య ఉపకేంద్రంలో మౌలిక వసతులు మెరుగుపరిచి,అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ సూపర్వైజర్ స్వర్ణలత స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,రెండో ఏఎన్ఎం నియామకం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఆర్‌సి మండల చైర్మన్ నర్సింగ్ దాస్ విలేజ్ కమిటీ చైర్మన్ కృష్ణ రాథోడ్ గులాబ్ సింగ్ పరిసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల కిడ్నాప్ పాల్పడుతున్న ముఠా అరెస్ట్

## వివరాలు వెల్లడించిన సిపి సన్ ప్రీత్ సింగ్



**వరంగల్ బ్యూరో, జనవరి 10 (జనం సాక్షి)**వరంగల్ నగరంలో చిన్నపిల్లల కిడ్నాప్లకు పాల్పడుతున్న నిందితులను కాజిపేట్ పోలీసులు మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కలసి అరెస్ట్ చేశారు. ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం వివరాలు వెల్లడించారు. 1)కొడుపాక నరేష్ వయస్సు: 42 సంవత్సరాలు గ్రామం ఘవాపూర్ గ్రామం, పెద్దపల్లి జిల్లా మరియు 2)వెల్పుల యాదగిరి, వయస్సు: 32 సంవత్సరాలు, నివాసం శాంతినగర్, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి జిల్లా కు చెందిన వారు కిడ్నాప్ చేసినట్టుగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. గత డిసెంబర్ నెల 28వ తేదీన తెల్లవారుజామున కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్ పాత్ పైన నిద్రిస్తున్న కన్నా నాయక్ కుమారుడైన 5 నెలల వయసున్న మల్లన్న అనే బాలుడిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన సంగటనలో బాలుడి తండ్రి కన్నా నాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాజీపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఇట్టి కేసు దర్యాప్తులో భాగంగా కాజిపేట్ మరియు టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందాలుగా ఏర్పడి విచారించగా నేరాస్తలంలో లభించిన ఆధారాలతో పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు ఇద్దరు ఈ రోజు ఉదయం అద్దెకు తీసుకున్న కారులో మళ్ళీ చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేద్దామని ప్రయత్నిస్తున్న సమయంలో అనుమనస్పదంగా కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫూట్ పాత్ వద్ద రెక్కి నిర్వహిస్తున్న ఇద్దరు నిందితులను కాజీపేట పోలీసులు పట్టుకొని విచారించగా వాళ్లు 28 డిసెంబర్, 2025 రోజున కిడ్నాప్ చేసిన ఐదు నెలల బాబు కిడ్నాప్ తో పాటుగా గతంలో నలుగురు చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేసినట్టుగా ఒప్పుకున్నారు. ఇట్టి పిల్లలను వీళ్ళు పిల్లలు కలగలేని దంపతులకు అనాధాశ్రమాల నుంచి తీసుకొచ్చి ఇస్తున్నట్టుగా నమ్మబలికి డబ్బులకు అమ్ముకున్నారు. 28 డిసెంబర్, 2025 రోజున కిడ్నాప్ చేసిన ఐదు నెలల బాబుని జన్నారం మండలం లింగయ్యపల్లీ గ్రామంలో, ఇదే విదంగా గతంలో ఇద్దరు నిందితులు కిడ్నాప్ చేసిన నలుగురు పిల్లల్లో 2025 ఆగస్టు లో వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్లాట్ఫాం పైన తల్లిదండ్రులతో నిద్రిస్తున్న 10 నెలల పాపను మంచిర్యాల జిల్లా నస్పూర్ లో, 2023 అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నందు తల్లిదండ్రులతో నిద్రిస్తున్న మూడు సంవత్సరాల బాబును జన్నారం మండలంలో, 2025 అక్టోబర్ నెలలో మంచిర్యాల రైల్వే స్టేషన్ ముందు తల్లిదండ్రులతో నిదురిస్తున్నటువంటి 05 నెలల పాపను మంచిర్యాలలో మరియు 2025 జూన్ నెలలో రామగుండం రైల్వే స్టేషన్ ముందు తల్లిదండ్రులతో నిద్రిస్తున్న 10 నెలల పాపను జగిత్యాల జిల్లాలో అమ్మినారు. ఇట్టి నేరస్తుల నేర ఒప్పుకోలు ఆధారంగా కాజీపేటలో అపహరణకు గురైన ఐదు నెలల బాబు మల్లన్నతో పాటుగా మిగతా నలుగురు పిల్లల పిల్లలను రెస్క్యూ చేయడం జరిగింది. అదేవిధంగా ఎలాంటి చట్టబద్ధ ఆధారాలు లేకుండా కొనుగోలు చేసిన దంపతులను కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది. చిన్నపిల్లల కిడ్నాప్లకు పాల్పడుతున్న నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్కోర్స్, కాజీపేట పోలీస్ స్టేషన్కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, టాస్క్ ఫోర్స్, కాజీపేట ఏసీపీ లు మధుసూదన్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది తో పాటు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక,డిజిటల్ అక్షరాస్యత పై అవగాహన




**నస్పూర్ (జనంసాక్షి):**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీతారాంపల్లి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత పై శాఖ నిర్వహణ అధికారి నరసింహస్వామి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవిల గురించి, డిజిటల్ మోసాల గురించి తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ భీమా పథకాల గురించి వివరించారు. రమేష్ కల్చరల్ అసోసియేషన్ కళాజాత బృం దం కళా ప్రదర్శనచేశారు. ఈకార్యక్రమంలో బ్యాంకుఖాతాదారులు పాల్గొన్నారు.

# పరకాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి




## కార్యకర్తలకు ఎమ్మెల్యే రేవూరి పిలుపు

**పరకాల, జనవరి 10 (జనం సాక్షి):**పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి కార్యకర్తలు అందరూ సమిష్టితో కృషి చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల సన్నాహక కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.అంతకుముందు కార్యకర్తలకు మున్సిపల్ ఎన్నికలపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న పరకాల మున్సిపల్ ఎన్నికల్లో 22 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ గెలుపు కార్యకర్తలదేనని, ప్రతి ఒక్కరూ పాత కొత్త అని తేడా లేకుండా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు.పార్టీ కార్యకర్తలే కాంగ్రెస్ బలమని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని, పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే సస్పెండ్ చేస్తామని అన్నారు. ఇప్పటికే టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని, గత ప్రభుత్వ పాలకులు అభివృద్ధి ముసుగులో దోచుకున్నారని అన్నారు.

# వ్యాపారుల షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేయాలి



## మీడియాపై అనుచిత వ్యాఖ్యలకు ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలి

## బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే డా. కాళీ ప్రసాద్‌రావు డిమాండ్

**పరకాల, జనవరి 10 (జనం సాక్షి):**పరకాల బస్టాండ్ ఆవరణలో చిరు వ్యాపారులకు జీవనోపాధి కల్పించేలా నిర్మాణంలో ఉన్న కాంప్లెక్స్‌ను వెంటనే పూర్తి చేయాలని బీజేపీ కాంటెస్ట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్‌రావు డిమాండ్ చేశారు. బస్టాండ్ పరిసరాల్లో ఇటీవల జరిగిన మహిళ మృతి ఘటన బాధాకరమని, ఇందుకు కారణమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు.శనివారం పరకాల బీజేపీ పట్టణ కార్యాలయంలో అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మాజీ ఎమ్మెల్యే చిరు వ్యాపారుల కోసం కాంప్లెక్స్ నిర్మాణాన్ని ప్రారంభించి మధ్యలోనే వదిలేశారని, ప్రస్తుతం ఎమ్మెల్యే పదవిలో ఉన్న వారు రెండేళ్లు పూర్తయినా దానిపై కనీసం తట్టెడు మట్టికూడా వేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా నష్టపోకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ప్రజల పక్షాన నిలబడి పోరాడే మీడియా మిత్రులపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకారంమని డా. కాళీ ప్రసాద్‌రావు అన్నారు. అలాంటి వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని విలేకరులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మీడియానే ఎమ్మెల్యేలను ప్రజల ముందుకు తీసుకొచ్చిందని, అలాంటి వారిపై వ్యాఖ్యలు చేయడం విడ్డూరమని విమర్శించారు.రెండేళ్ల పాలనలో పరకాల నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో ప్రజలకు వివరించాలని ఆయన సవాల్ విసిరారు. పరకాల అభివృద్ధి పూర్తిగా బ్రష్టు పట్టిందని, గత ప్రభుత్వంలోనూ, ప్రస్తుత పాలనలోనూ ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.పరకాల అభివృద్ధి చెందాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. పునర్విభజనలో పరకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా లేదా జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని, నిధులు మంజూరు చేసి విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు ఆర్పి జయంత్ లాల్, కోలనుపాక భద్రయ్య, పూర్ణచారి, చందుపట్ల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, జిల్లా నాయకులు సిరంగి సతీష్ కుమార్, కుక్కల విజయ్ కుమార్, మార్త బిక్షపతి, బండి రవి, మార్త రాజభద్రయ్య, బాసాని సోమరాజు, రాజవీరు, దంచనాల సత్యనారాయణ, మహిళా నాయకురాలు వేలిశెట్టి శారద, సదారాణి, దంచనాల కిరణ్, కోడల లింగమూర్తి, పైండ్ల రంజిత్ కానుగుల గోపీనాథ్, బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్, ఆకుల శ్రీధర్, సాద మధుకర్, తడుక విక్రమ్, దాసరి వెంకటేశ్వర్లు, ఉడుత చిరంజీవి, కృపేందర్ రెడ్డి, బీరం రాజు రెడ్డి, సారంగా నరేష్, కాగితపు చంద్రమోహన్, గునిగంటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# అరవింద పబ్లిక్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**వరంగల్ ఈస్ట్, జనవరి 10 (జనం సాక్షి)** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య ముగ్గులు (రంగోలి), కైట్ ఫెస్టివల్ పోటీలను ప్రారంభించారు. పిండి, రంగు పొడులు, పువ్వులతో విద్యార్థులు వారి అద్భుతమైన కళా ప్రదర్శనలతో అందమైన ఆకృతులతో పోటిపడి వేసిన ముగ్గులు చూడముచ్చటగా ఉన్నాయి. గాలిపటాలు, ముగ్గులతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ మన భారతీయ సంప్రదాయంలో ముగ్గు చాలా ప్రత్యేకమైన స్థానం కలిగి ఉందని, ఇంటి ఎదుట వేసే ముగ్గు కేవలం అలంకారమేగాక శుభప్రతీకం, సాంస్కృతిక విలువల ప్రతిబింబం కూడా అని అన్నారు. ఈ ముగ్గుల పోటీలు కేవలం కళా ప్రదర్శనలే కాదు; మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, ఐక్యత, ఆనందానికి ప్రతీకలు అని అన్నారు. విద్యార్థులలోని సృజనాత్మకత, కళాప్రతిభను వెలుగులోకి తీసుకొనిరాడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు కె అశ్విని, ఎ నర్మద, కె దివ్యశ్రీ, అఫ్రీన్, ఎ సుష్మిత, కె గౌతమి, ఎం రమ్య, జి లీనా శ్రీ, జి బాల ప్రభ, పి స్రవంతి, పి సుప్రియ, కె కస్తూరి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ లో చోరీ...!

## రూ. 6 వేల విలువ చేసే వస్తువుల అపహరణ



**చెన్నారావుపేట, జనవరి 10:( జనం సాక్షి ):** మండలంలోని అమీనాబాద్ గ్రామంలో చోరీ జరిగిన సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన కాట్ల రాములు కు చెందిన కిరాణం షాపు వెనకాల ఉన్న రేకులను శుక్రవారం అర్ధరాత్రి వేళలో గుర్తుతెలి యని దుండగులు తొలగించి లోనికి చొరబడ్డారు. లోపల ఉన్న రూ. 3 వేల నగదు, సిగరెట్ ప్యాకెట్లు, మద్యం బాటిల్లు, బనీన్లు, డ్రాయర్లు సుమారు రూ. 3 వేల విలువ చేసే వస్తువులు మొత్తం రూ. 6 వేల విలువచేసే వస్తు సామా గ్రిని అపహ రించుకుపోయారు. రోజువారి మాదిరిగానే శనివారం ఉదయం కిరాణం షాపు వద్దకు వచ్చి చూసేసరికి దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందిం చడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ఈ మేరకు బాధితుడు కాట్ల రాములు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

## ధనసరి అనసూయ సీతక్క



**ములుగు బ్యూరో,జనవరి10(జనం సాక్షి):**వన దేవతల సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం రోజున తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను రాష్ట్ర పంచాయతీరాజ్ ,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి దర్శించుకున్నారు.అనంతరం మంత్రి సీతక్క ఆలయ ప్రాంగణ అభివృద్ధి పనులను,ఫ్లోరింగ్ పనులను, క్యూ లైన్ షేడ్స్ నిర్మాణాలను పరిశీలించి త్వరిత గతిన పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సెలవు దినాల లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం కలిగే విధంగా చూడాలని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చేతుల మీదుగా గద్దెల పునః ప్రారంభం చేయడం జరుగుతుందని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణం విద్యుత్ కాంతుల వెలుగులతో ఆకర్షవంతగా కనిపించడం కోసం నూతన ఆధునిక విద్యుత్ దీపాలను అమర్చడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆలయ పూజారులు,గుత్తేదారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డిపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం స్థానిక సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన వారికి అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శరత్ బాబు, ఎడ్ల ప్రియాంక, వివోఏ సునీతా రెడ్డి, గ్రామ మహిళా అధ్యక్షురాలు మిరియాల సునీత రెడ్డి, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బైక్ దొంగ అరెస్టు, రిమాండ్ కు తరలింపు



**పరకాల, జనవరి 10 (జనం సాక్షి):**పరకాల పట్టణంలో బైకు దొంగతనం చేసి పోలీసుల కళ్ళు గప్పి తిరుగుతున్న దొంగను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పరకాల సిఐ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని శ్రీనివాస కాలనీకి చెందిన మంద అరవింద్ తాగుడు, జల్సాలకు అలవాటు పడి డబ్బులు సరిపోక పోవడంతో సులువుగా డబ్బులు సంపాదించే ఉద్దేశంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని, పరకాల పట్టణం పిట్ట వాడలో ఇంటి ముందు నిలిపి ఉంచిన చెక్క శ్రీనివాస్ కు చెందిన 35 వేల రూపాయల విలువగల స్ప్లెండర్ ప్లస్ బైకును దొంగిలించాడని తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు శనివారం రోజున పోలీసులు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మంద అరవింద్ ను పట్టుకొని విచారించగా తన నేరాన్ని ఒప్పుకున్నట్లు, అతని నుండి బైకును స్వాధీనం చేసుకుని, అతన్ని రిమాండ్ కు తరలించినట్లు సిఐ క్రాంతి కుమార్ తెలిపారు. బైక్ దొంగను పట్టుకోవడంలో ప్రతిభను కనబరిచిన ఎస్ఐ పి. పవన్, సిబ్బందిని ఎసిపి, సి ఐ అభినందించారు.

# ఎమేడారం జాతరలో ప్లాస్టిక్ వాడకండి

## పర్యావరణాన్ని రక్షించండి

## మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు,జనవరి10(జనం సాక్షి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జాతర అటవీ ప్రాంతంలో ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా "ప్లాస్టిక్ ను వాడకండి. పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే గోడపత్రికలను మరియు "జాతరకు వచ్చే భక్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకండి"అనే కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం జాతర కు వచ్చే భక్తులు అటవీ ప్రాంతం లో పర్యావరణాన్ని కాపాడుతూ,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్ల ను ఉపయోగించవద్దని అన్నారు. వాటి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తాయని అన్నారు.ప్లాస్టిక్ ప్లేట్స్ కవర్లలో వేడి, వేడి ఆహారం తీసుకోవద్దన్నారు.దానివల్ల జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మేడారం జాతరలో భక్తులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా గాలి, భూమి నీరు ను రక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,ఎస్పీ రామ్నాథ్ సుధీర్ కేకన్,డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్,ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్,సభ్యులు రాముసేవక్, రవికాంత్,అటవీ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గూడెల్లి నవ్య ఫౌండేషన్ను ప్రారంభించిన

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్

**ములుగు,జనవరి10(జనం సాక్షి):**శనివారం జిల్లా కేంద్రంలోని రామాలయం ఆవరణలో గూడేల్లి ఓదెలు కేత దంపతుల కూతురు కావ్య పేరుతో నూతనంగా ఏర్పాటుచేసిన గూడెల్లి కావ్య ఫౌండేషన్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచంద్రతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ఫౌండేషన్ ను ప్రారంభించారు.సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ దివ్యంగురాలైన గుడెల్లి నవ్య సాటి దివ్యాంగులకు అండగా నిలవాలని ఉద్దేశంతో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఫౌండేషన్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. ఫౌండేషన్ దివ్యాంగుల కోసం చేసే కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి దివ్యాంగులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జయపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చింత నిప్పుల బిక్షపతి,కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గుంటోజు పావని,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అభినయ్, ఫౌండేషన్ సభ్యులు,దివ్యాంగులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

## వాగ్దేవి కాలేజీలో

### సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ ప్రతినిధి జనవరి 10 (జనం సాక్షి)** :వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం 52వ డివిజన్ పరిధిలోని వాగ్దేవి కళాశాల వెనుక భాగంలో చేపట్టనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.స్థానిక ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ డ్రైనేజీ నిర్మాణాన్ని చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. డ్రైనేజీ పూర్తయితే వర్షాకాలంలో నీటి నిల్వలు, మురుగు సమస్యలు తగ్గి ప్రజలకు స్పష్టమైన ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. నయీం నగర్ పరిసర ప్రాంతాల్లో నాలాల వ్యవస్థను పటిష్టం చేస్తున్నామని, దీనికి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. గ్రేటర్ వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం ప్రభుత్వం ఇప్పటికే నిధులు కేటాయించిందని, ఈ నెలలోనే పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ప్రజలు ఓటు వేసి గెలిపించినందుకు చరిత్రలో నిలిచేలా అభివృద్ధి పనులు చేస్తామని ఆయన అన్నారు. అనంతరం వాగ్దేవి కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోగి మంటలను వెలిగించి ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొంటూ, అభివృద్ధితో పాటు సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ చాడ స్వాతి శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు తడుక సుమన్,డైరెక్టర్ శ్రవణ్ రెడ్డి,నాయకులు సుగుణాకర్ రెడ్డి,అశ్విన్ రాథోడ్,బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు,పీఆర్సీ సాధనకై త్వరలో కార్యాచరణ



**హనుమకొండ ప్రతినిధి జనవరి 10 (జనం సాక్షి)** :సీపీఎస్ రద్దు, పీఆర్సీ సాధన అజెండా గా త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ తెలిపారు. శనివారం హనుమకొండ ఎస్టీయూ భవన్ లో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కామగోని రాంబాబు అధ్యక్షతన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 51 శాతం ఫిట్ మెంట్ తో నూతన పీఆర్సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ రెండు అంశాలే ఎజెండాగా త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ప్రభుత్వం నెల నెలా విడుదల చేస్తున్న 700 కోట్లు బకాయిలు ఏ మాత్రం సరిపోవటం లేదని, నెలకు1000 కోట్లు కేటాయించి ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు అన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 5 న ఆల్ ఇండియా జాక్టో ఆధ్వర్యంలో ఢిల్లీ లో చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు కామగోని రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల వల్ల ఉపాధ్యాయులపై రోజు రోజు కు ఒత్తిడి పెరుగుతోందని, బోధనేతర పనులు తగ్గించి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని, నెల నెలా పదోన్నతులు కల్పించి ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నామాని సాంబయ్య, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర రమేష్, పూర్వ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, ఆర్ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు మాలోత్ గణపతి, వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మధు లిమాయే,దానం నాగరాజు, హనుమకొండ జిల్లా ఆర్థిక కార్యదర్శి దానం శివకోటి, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి



**హనుమకొండ ప్రతినిధి జనవరి 10 (జనం సాక్షి)** :మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలని, వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ డీసీసీ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకంపై కక్షసాధింపు చర్యలకు పాల్పడడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమన్నారు. పేదల కోసం రూపొందించి అమలు చేస్తున్న పథకాలను నిర్వీర్యం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది కుటుంబాలు జీవనాధారం పొందుతున్నాయని, అలాంటి పథకాలను అడ్డుకోవడం పేదల పాలిట శాపంగా మారుతుందన్నారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూదేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్ర శూన్యమని, ఇప్పుడు కూడా దేశ అభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాలను అడ్డుకోవడమే వారి విధానంగా మారిందన్నారు.కుడా చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన నూతన వీబీ జీ రాంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20 నుండి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని, తొలుత రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామపంచాయతీలలో ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానము చేస్తారని, ఆ తరువాత ఉమ్మడి జిల్లాలలో నిర్వహించే సభలలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, పెరమాండ్ల రామకృష్ణ,కూచన రవళి, వీసం సురేందర్ రెడ్డి,కార్పొరేటర్లు జక్కుల శ్రీనివాస్, విజయశ్రీ రజాలి తదితరులు పాల్గొన్నారు.

# డీఆర్ డిపో సేల్స్‌మన్ దురుసు ప్రవర్తన : కాళేశ్వరం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి



**కాళేశ్వరం, జనవరి 11(జనం సాక్షి)**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని డీఆర్ డిపో రేషన్ షాప్‌లో పనిచేస్తున్న సేల్స్‌మన్ తీరుపై గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ సేల్స్‌మన్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రేషన్ షాప్ ఉదయం 10 గంటలకు తప్పనిసరిగా తెరవాల్సి ఉండగా, ఆ సమయానికి షాప్ తెరవకపోవడం, సాయంత్రం ఐదు గంటలకు ముందే మూసివేయడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, కూలీలు గంటల తరబడి షాప్ ముందు వేచి ఉన్నా, సరైన సమాచారం ఇవ్వకుండా షాప్ మూసివేయడం వల్ల వారికి తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు.షాప్‌కు వచ్చిన ప్రజలు ఈ విషయంపై ప్రశ్నిస్తే, వారి పట్ల సేల్స్‌మన్ దురుసుగా ప్రవర్తిస్తూ మీరు ఎవరికి కంప్లైంట్ చేసుకుంటే చేసుకోండి అంటూ బెదిరింపులకు దిగుతున్నాడని గ్రామస్థులు చెబుతున్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు, ప్రభుత్వ సేవలకు తీరని అవమానంగా ప్రజలు భావిస్తున్నారు.ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ సరుకులను సక్రమంగా అందించాల్సిన బాధ్యత ఉన్న సేల్స్‌మన్ ఈ విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పథకాలపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సేల్స్‌మన్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుని, అతనిని విధుల నుంచి తొలగించి బాధ్యతాయుతమైన మరో సేల్స్‌మన్‌ను నియమించాలని గ్రామ ప్రజలు జీసీసీ అధికారులకు గట్టిగా విజ్ఞప్తి చేస్తున్నారు.ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా రేషన్ షాప్ నిర్వహణపై కఠినమైన పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని కూడా ప్రజలు కోరుతున్నారు.

# సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతరలను ఘనంగా నిర్వహించాలి

## స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్ పూర్,జనవరి 10 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో సమ్మక్క సారలమ్మ జాతరలను భక్తులకు ఎలాంటి ఇబ్బం దులులేకుండా విజయవంతంగా నిర్వహించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘన పూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో జరగనున్న మినీ సమ్మక్క సారలమ్మ జాతరల ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై వివిధ శాఖల అధికారు లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతర కమిటీ చైర్మన్లను,సర్పంచులను జాతరలో చేయాల్సినఏర్పాట్లను, తీసుకోవాల్సిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలో 8 ప్రాంతాలలో జరిగే సమ్మక్క సారలమ్మ వనదేవ తలజాతరలను ఘనంగా నిర్వహించాలని అన్నా రు.నియోజకవర్గ పరిధిలో జాతరల నిర్వహణకు 54లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతీ జాతరకు తహసీల్దార్ ఇంచార్జ గా విద్యుత్, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖల అధికారులతోపాటు జాతరకమిటీ చైర్మన్లు, సర్పం చులతో కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కమిటీ 12తేదీలోపు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ప్రతిపాదనలు సిద్ధం చేసి 13వ తేదీన కలెక్టర్ కి అందించాలని సూచించారు. జాతరలో 24 గంట లు విద్యుత్ ఉండేలా చర్యలుతీసుకోవాలని తెలి పారు. జాతర ప్రాంతాలలో పార్కింగ్, ట్రాఫిక్ సమ స్యలు లేకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరలను నిర్వహించాల ని అన్నారు.తహసీల్దార్,ఎంపిడివోలు ఇంచార్జ్ గా కమిటీలు12వతేదీలోగా ప్రతిపాదనలు పంపించా లని సూచించారు. జాతర వద్దకు రోడ్డు ఫార్మేషన్, విద్యుత్, మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు, పారిశుధ్యం వంటి వసతులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖలుసమర్థవంతంగా పనిచేయాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకుఅవకాశం లేకుండా జాతరల ను విజయవంతంగా నిర్వహించాలని ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ భక్తుల భద్రత, సౌక ర్యాలే ప్రధాన లక్ష్యంగా మినీ మేడారం జాతర ఏర్పాట్లు కొనసాగాలని అధికారులకు సూచించా రు. జాతర నిర్వహణలో ఎక్కడైనా లోటుపాట్లు ఉన్నట్లయితే వాటిని వెంటనే సరిదిద్దాలని అధికా రులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతర కావడంతో, కేటాయించిననిధులను సమర్థవంతంగా వినియో గించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రత్యేకంగా శాని టేషన్,త్రాగునీరు, రహదారులు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని, వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి జాతరను అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూలు కుంట లావణ్యశిరీష్ రెడ్డి,చిల్పూర్ ఆలయకమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆర్డివో వెంకన్న, ఏసీపీ భీమ్ శర్మ, వివిధ శాఖల ఎస్సైలు, డీఈలు, ఏఈలు, సిఐలు, ఎస్సైలు, సర్పంచులు, జాతర కమిటీ చైర్మన్లు, నాయకులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**పాలకుర్తి/ దేవరుప్పుల జనవరి 10 (జనంసాక్షి)** అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి రావాలని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ మేరకు శనివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దేవరుప్పుల మండల కేంద్రంలోని కొత్తవాడ కాలనీలో సంక్రాంతి పండుగ కానుకగా నూతనంగా ఏర్పాటు చేసిన 24గంటల విద్యుత్ లైన్ ను ప్రారంభించడానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని ఆహ్వానించారు. ఆయన వెంట దేవరుప్పుల మండల, గ్రామ నాయకులు ఉన్నారు.

# పేదలకు అండగా కళ్యాణలక్ష్మి పథకం

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, జనవరి 10(జనంసాక్షి)** పేద కుటుంబాలకు అండగా క ళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలు ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు చెందిన లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపడుచులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ పథకం వల్ల అనేక మంది పేద కుటంబాలకు పెద్ద దిక్కుగా ఉపయోగపడుతందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఈ చెక్కులను వృథా చేయకుండా ప్రతి ఒక్క అడబిడ్డ అవసరానికి ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 116 మంది అర్హులైన లబ్దిదారులకు రూ. 1,16,13,456 కోటి విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. దేవరుప్పుల మండలానికి చెందిన 94 మంది లబ్దిదారులకు గాను రూ.94,10,904 లక్షలు చెక్కులను అందచేశారు.ఈ కార్యక్రమంలో ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా ముజుల, తహసీల్దార్ సరస్వతీ, సర్పంచులు లోనె శ్రీనివాస్, కారుపోతుల శ్రీనివాస్, బొడిగె ప్రదీప్ గౌడ్, దేవరుప్పుల సర్పంచు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి, చిలువేరు కృష్ణమూర్తి. బండి పెల్లి మనమ్మ, బిర్రు సోమేశ్వర్. తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## కొండుకుర్‌లో చీరల పంపిణీ



**కడెం: జనవరి 10(జనం సాక్షి)** కడెం మండలం లోని కొండుకూర్ గ్రామంలోనీ గ్రామ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం ద్వారా వచ్చిన ఇందిరమ్మ చీరలని కడెం మండల ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్య క్షుడు, కందుకూర్ గ్రామ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి గ్రామ సెక్రెట రీ అరుణ తో కలిసి లబ్ధిదారులకి చీరలనీపంపిణి చేసారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకి పెద్ద పీఠ వేస్తుందని మహిళలకు, వడ్డీ లేని రుణాలు , ఉచిత బస్సు ప్రయాణం చీరల పంపిణీ, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మరియు అనేక మహిళా సాధికారిత అబివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతుంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శశికాంత్ ఆధ్వర్యంలో సర్పంచ్ లహరిక రాజేష్ కు ఘన సన్మానం



**కడెం: జనవరి 10(జనం సాక్షి)** కడెం మండలంలోని మాసా యిపేట్ గ్రామంలో శనివారం రోజున గ్రామ సర్పంచ్ దుర్గం లహరిక రాజేష్ ను నిర్మల్ జిల్లా లో వైద్య నారాయణ అనే విధంగా పేరు గాంచినటువంటి స్వప్న హాస్పిటల్ ఎంబిబిఎస్ డాక్టర్ శశికాంత్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. తదుపరి హాస్పిటల్ క్యాలెండర్ ను గ్రామపంచాయతీ వద్ద గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అతి చిన్న వయసులోనే ఆర్ఎంపీ డాక్టర్ గా గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించి వారి మనసు గెలిచి నేడు సర్పంచిగా కూడా విజయం సాధించడం చాలా గొప్ప విషయమని రాజేష్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, వి డి సి సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అధికారులతో సింగరేణి డైరెక్టర్ సమీక్ష సమావేశం

శ్రీరాంపూర్(జనంసాక్షి): సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వర్లు,ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ఏరియా జిఎం కార్యాలయంలో చెన్నూర్ సౌత్ బ్లాక్ సంబం ధించిన పలు అంశములపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ సింగరేణి ఆధ్వర్యంలో ఉన్న సౌత్ బ్లాకును రాబోవు కాలంలో ఉపరితల గని చేయడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని దానికి సంబంధించిన అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఒ టు జిఎం సత్యనారాయణ,ఇందారం ఉపరితల ప్రాజెక్టు ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి,ఏరియా సర్వే అధికారి నర్సింగరావు, ఎస్టేట్స్ అధికారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతరను విజయవంతం చేయాలి

## నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి



**చెన్నారావుపేట, జనవరి 10 ( జనం సాక్షి):** శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి జాతరను ఆలయ కమిటీ బాధ్యులు విజయవంతం చేయాలని నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశీలించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జాతర కొనసాగుతుందన్నారు. జాతరలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో మొక్కులు చెల్లించుకోవాలని సూచించారు. జాతరలో ఎలాంటి గొడవలు, అల్లర్లు జరగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ బాధ్యులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్, పరకాల రాజన్న, మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, మల్లం సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## నాయక్ పోడు కాలని పాఠశాలలో ముగ్గుల పోటీలు



**చెన్నారావుపేట, జనవరి 10 ( జనం సాక్షి):** మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారు లోని నాయక్ పోడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో రంగవల్లి పోటీలు, ముందస్తు సంక్రాంతి సంబరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మెర సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మెర సతీష్ మాట్లాడుతూ తెలంగాణలోని మన పండుగలు, మన సంస్కృతికి ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో చిన్నారుల రంగవల్లి పోటీలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు రాలు. జాటోత్ పద్మ, సిఆర్ పి బాలు, వెంకటమ్మ, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి



## ఎస్సై శ్రావణ్ కుమార్

**చిట్యాల, జనవరి 10( జనం సాక్షి):** సంక్రాంతికి ఊరెళ్లే వారు కొన్ని జాగ్రత్తలు పాటించాలని ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని చిట్యాల పరిసర గ్రామాల్లో నివసించే ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లే క్రమంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్తుంటారు. ఈ తరుణంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదని బ్యాంకు లాకర్ లో పెట్టుకోవాలని తెలిపారు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని మీ మొబైల్ కు కనెక్ట్ చేసుకోవడం ద్వారా ఎక్కడి నుండైనా మీ ఇంటిని పర్యవేక్షించవచ్చు. రాత్రి సమయంలో ఇంటిముందు వెనుక భాగాన బల్బులు వెలిగెలా చూసుకోండి .నిరంతరం లైట్లు వెలగడం కంటే సెన్సార్ లైట్లు వాడడం ఉత్తమం. సోషల్ మీడియాలో ఊరికి వెళ్తున్నట్లు ప్రయాణంలో ఉన్నట్లు ఫోటోలు స్టేటస్లు పెట్టకండి. ఇది దొంగలకు సమాచారం ఇచ్చినట్లు అవుతుంది. ద్విచక్ర వాహనాలు, కార్లు పార్కింగ్ చేసేటప్పుడు సరైన లాకింగ్ సిస్టం వాడండి. బస్సులో, రైళ్లలో ప్రయాణించేటప్పుడు అపరిచిత వ్యక్తులు ఇచ్చే తిను బండారాలు తీసుకోకండి .అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. అత్యవసర సమయంలో డయల్ 100 లేదా స్థానిక స్టేషన్ కు ఫోన్ చేయాలని ఎస్సై జి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## రైతులందరు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**బెల్లంపల్లి, జనవరి 10, (జనంసాక్షి)**రైతులందరు తప్పక ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి సురేఖ కోరారు. శనివారం బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యమంలో సర్పంచ్ సాయి కృష్ణ, ఏడిఏ రాజ నరేందర్, వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, ఏఈఓ శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ ఇకముందు అన్ని వ్యవసాయ స్కీములకు అనుసంధానం కానున్నాయని, పీఎం కిసాన్, ఎరువులు, వ్యవసాయా యాత్రికరణ మొదలగు పథకాలను రిజిస్ట్రేషన్ నెంబర్లతో అనుసంధానిస్తారని వివరించారు. ప్రతీ రైతు విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు, బెల్లంపల్లి ఏడిఏ రాజ నరేందర్ మాట్లాడుతూ ప్రతీ పౌరుడికి ఆధార్ ఎలానో ప్రతీ రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ నెంబర్ ఉండాలని తెలిపారు. వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రైతులందరు విధిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

# భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**తాడ్వాయి, జనవరి 10 (జనంసాక్షి)**సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ హైదరాబాద్ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ గోపాల్ రావు తో కలిసి మేడారంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను పరిశీలించారు. శనివారం ఆయన మేడారంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించి భక్తులకు మెరుగైన వైద్యాన్ని అందించి సేవలలో ముందు వరుసలో ఉండాలని తెలిపారు. మహా జాతరకు తయారుచేసిన ప్రణాళికల ప్రకారం మందులను, సర్జికల్ పరికరాలను, బెడ్లను సమకూర్చుకోవాలని సూచించారు. అనంతరం ఆయన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా ప్రోగ్రాం అధికారుల ఇన్చార్జిలతో ఐటీడీఏ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతరలో వైద్య శిబిరాల ఏర్పాటును ఎప్పటికప్పుడు పరిశీలించాలని అలాగే జాతరలో 50 బెడ్స్ 30 ఉచిత వైద్య శిబిరాలను మరియు మరో 40 వైద్య శిబిరాలను రోడ్ల ప్రక్కలలో ఏర్పాటుచేసి భక్తులకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం టీటీడీ కల్యాణ మండపం వద్దనున్న 50 పడకలతో ఏర్పాటు చేసిన వైద్యశాలను పరిశీలించి సంబంధిత అధికారులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులు డాక్టర్ గోపాల్ రావు, డాక్టర్ అప్పయ్య, జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, డెమో సంపత్, డిపియంఎం సంజీవరావు, విప్లవ్, తిరుపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఖజీణవ

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

## భీమిని ఎస్ఐ విజయ్ కుమార్

**భీమిని జనవరి 10 జనం సాక్షి**ప్రాణాంతకమైన చైనా మాన్జాను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని భీమిలి ఎస్సై విజయ్ కుమార్ అన్నారు. కమిషనర్ అంబర్ కిషోర్ జ ఆదేశాల మేరకు మండలంలోని పతంగులు విక్రయిస్తున్న పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు ప్రాణాంతకమైన చైనా మాంజా విక్రయించడం చట్ట విరుద్ధమని చైనా మాంజ వల్ల ప్రమాదాలు సంభవిస్తే మరణించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దీనిపై నిషేధం ఉందని పతంగులు విక్రయించే దుకాణదారులు ఎవరు విక్రయించవద్దని సూచించారు. పతంగులను పిల్లలు కూడా రోడ్లపై నిలబడి ఎగరవేయవద్దని కాళీ ప్రదేశానికి వెళ్లి పతంగులను ఎగురవేయాలని రోడ్లపై ఎగరవేస్తే పతంగులకున్న దారం వల్ల వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని దృష్టిలో పెట్టుకొని పతంగులు మైదాన ప్రాంతంలో ఎగురవేయాలని సూచించారు చైనా మాంజా వల్ల గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయని దృష్టిలో ఉంచుకొని దుకాణాల్లో తనిఖీలు నిర్వహించడం జరిగిందని చైనా మాంసంతో పట్టుబడితే కేసులు నమోదు చేయడం తప్పదని హెచ్చరించారు ఎస్సై వెంట కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ ఉన్నారు

## ఉప్పరపల్లి హేమాద్రి కుంట చెరువుకు బుంగ

## వృధాగా పోతున్న సాగునీరు

## ఆందోళనలో ఆయకట్టు రైతులు



**చెన్నారావుపేట, జనవరి 10 ( జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామ శివారులో ఉన్న హేమాద్రి కుంట చెరువు కట్టకు బుంగ పడిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఇదే చెరువు కట్టకు వర్షాకాలంలో బుంగ పడడంతో స్థానిక ఆయకట్టు రైతులు మట్టిని పోసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. పోసిన మట్టి కొట్టుకుపోవడంతో చెరువులోని సాగు నీరంతా వృధాగా పోతుందని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత నీటిపారుదల శాఖ ఏఈ కి ఫిర్యాదు చేసిన పట్టించుకోనట్లుగా వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత నీటిపారుదల శాఖ ఉన్నత అధికారులు స్పందించి చెరువు కట్టకు పడ్డ బుంగకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టి సాగునీరు వృధాగా పోకుండా పంటలకు ఉపయోగపడే విధంగా చూడాలని ఆయకట్టు రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో

## మహిళలకు పెద్దపీట



**మరిపెడ జనవరి 10 (జనంసాక్షి)**మరిపెడ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పెద్దపీట వేస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ భూక్యా జానకి రాములు నాయక్ అన్నారు. ఆధివారం ఆమె మరిపెడ మండలం మూలమర్రి తండా జీపీ పరిధిలోని స్వయం సహాయ సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జానకి రాములు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఆడబిడ్డ కు సారె పెట్టి, మహిళలను గౌరవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీ సాగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. 20 గ్రూపుల్లోని 221 సభ్యులకు వీరులు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తేజావత్ నెహ్రూ నాయక్, భూక్యా వెంకన్న నాయక్, వంకుడోత్ రవి, భరత్ నాయక్ సీత్యా, భూక్యా వీరన్న, ఉప సర్పంచ్ కిషన్ నాయక్, వార్డు సభ్యులు హరి సింగ్, అరుణ, సోమాని, నీలమ్మ, సోమ్లి, సునీత, గ్రామ కార్యదర్శి ప్రణయ్, సిసి చందు, సిఏ పద్మ తదితరులు పాల్గొన్నారు

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

**ఏటూరునాగారం,జనవరి 10(జనంసాక్షి).**ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం గ్రామ పంచాయితీలో గల చింతల పాడు గొత్తి కోయగూడెంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు జిష్ణుదేవ్ వర్మ ఆదేశాలతో ములుగు జిల్లా పాలనాధికారి ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచనలతో 20 కుటుంబాలకు అభయ ఫౌండేషన్ వారు పంపించిన 6 కుర్తాలు, 44 పిన్నోస్, 44 బ్లౌజ్ లు, 16 బ్లాంకెట్స్, 44 నెక్కర్స్, 6 పైజామాలు, 26 ట్రవుసెస్, 66 షర్ట్స్ తదితర రకాల దుస్తులను ఏటూరునాగారం గ్రామపంచాయతీ 15 వార్డు మెంబర్ నాఘవత్ కిరణ్ ఆధ్వర్యంలో శనివారం రెడ్ క్రాస్ ములుగు జిల్లా పాలక మండలి సభ్యులు ముస్కు గోవర్ధన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు కక్కెర్ల నరేష్, నవీన్, శైలని బాబ, భట్టు ప్రవీణ్ లతో పాటు గొత్తి కోయ గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేస్తాం



**తొర్రూరు ,జనవరి 10 (జనం సాక్షి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తొర్రూరు మున్సిపాలిటీ పై కాషాయ జెండా ఎగురవేసి బీజేపీ సత్తా చాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఫంక్షన్ హాల్ లో తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశానికి బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ సభాధ్యక్షత వహించగా బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో తొర్రూరు పట్టణంలోని 16వార్డుల్లో బీజేపీ పోటీ చేస్తుందని, ఎవరితోనూ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని, రాష్ట్ర పార్టీ నిర్ణయం మేరకు ఖచ్చితంగా ఒంటరిగానే పోటీ చేస్తామని, ఈమేరకు పక్కాగా ప్రణాళికలు రచిస్తున్నామని,గత పార్లమెంటు ఎన్నికల్లో తొర్రూరు పట్టణంలో సుమారు ఐదు వార్డుల్లో అధికార పార్టీ కంటే కూడా ఎక్కువ ఓట్లు సాధించామని అదే పోరాట స్ఫూర్తిని అనుసరిస్తూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ శ్రేణులు కష్టపడి పని చేసి ఆయా వార్డుల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.బీజేపీ జనగామ జిల్లా ఇంఛార్జి కట్టా సుధాకర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ నిర్ణయం మేరకు పార్టీ సూచనలకనుగుణంగా పనిచేయాలని ఆయన కోరారు.ఈసమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, దేవరాయ ఎల్లయ్య, సీనియర్ జిల్లా నాయకులు శశిధర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు సుంకరనేని కోటేశ్వర్,ధరావత్ శ్రీనివాస్,కన్నెకంటి క్రిష్ణారెడ్డి,కె.పులేందర్,సిహ్యాచ్. సత్యనారాయణ,వివిధ మండలాల అధ్యక్షులు నూనె అనిల్,గట్టు రాంబాబు,భాస్కరా చారి,పులిగిల్ల ఉపేందర్,బస్వ భాస్కర్, బీజేపీ జిల్లా నాయకులు వద్లకొండ రవి,గడ్డం నరేంధర్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు రాపాక ప్రశాంత్,కాగు నవీన్,మండల ప్రధాన కార్యదర్శులు నడిగడ్డ సందీప్, సంతోష్, కొండా యాకన్న,భాస్కర్ నాయక్,దూకుంట్ల విజయ, బొడిగే శోభ,పట్టణంలోని సీనియర్ నాయకులు, వివిధ బూత్ కమిటీల అధ్యక్షులు గడల శేఖర్,గంధం రాజు,గట్ల భరత్,విజయ్ కుమార్,నూకల నవీన్, శీలం శ్రీనాథ్,నర్కుటి ఛలపతి రాజ్,తూర్పాటి సాయి ముకేష్,జలగం రవి, మెండీస్,శివ గణేష్, శ్రీనివాస్,సిరిపాటి విశాల్,గుండా సురేష్,పెండ్యాల గణేష్,ఈర్ల రాజు, అమరేందర్,మంచాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# గండ్ర వెంకటరమణారెడ్డి పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

**శాయంపేట, జనవరి 10 ( జనం సాక్షి)**శాయంపేట మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్యపు ఆరోపణలు మానుకోవాలని అన్నారు.చెప్పుతో కొట్టిన వారు ఎవరు?చెప్పు దెబ్బలు తిన్నవారు ఎవరు?అసలు మాకు సంబంధం లేని విషయాన్ని కావల్సుకొని మా నాయకుడు గండ్ర వెంకట రమణారెడ్డి పై లేనిపోని అసత్యపు ఆరోపణలు చేస్తూ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులు ,మీ గొడవలు మీరే పెట్టుకుంటున్నారు, మీ గోతులు మీరే తవ్వుకుంటున్నారు, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు ,సరైన సమయంలో మీకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు అని అన్నారు. శాయంపేట మండలంలో మా నాయకుడు రమణారెడ్డి చేసిన అభివృద్ధే తప్ప మీరు తట్టెడు మట్టి పోసింది లేదు అన్నారు.ఇంకొక్కసారి మా నాయకుడిపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు, అధికారం ఉంది కదా



అని నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకుంటారు అనుకుంటున్నారెమో కానీ మా నాయకుడిని అంటే ఊరుకునే ప్రసక్తే లేదు అన్నారు.ఇకనైనా సోయి తెచ్చుకొని రైతులు యూరియా దొరక్క అష్ట కష్టాలు పడుతుంటే పట్టించుకోకుండా మీకు మీరే గొడవలు పడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలం వెళ్ళబుచ్చడం సరికాదు.ఇలానే చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు మీకు సరైన గుణపాఠం చెప్తారు అన్నారు.

# పాలకుర్తిలో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం

**పాలకుర్తి, జనవరి 10(జనంసాక్షి)** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, స్వయంభు, శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో భారతీయజనతాపార్టీ జనగాం జిల్లా ఇంచార్జీ కట్టా సుధాకర్రెడ్డి శనివారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర సభ్యుడు లేగ రామ్మోహన్రెడ్డితో కలిసి సుధాకర్ రెడ్డి మాట్లాడారు. 1951లో అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ అధ్వర్యంలో దేశంలో అనేక రాష్ట్రాలు పునర్నిర్మాణం అయిన తర్వాత 75 సం వత్సరాల వైభవాన్ని సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ రోజుగా జరుపుకోవాలిని పిలుపునిచ్చారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఈ పర్వ్ దినాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. అందులో భాగంగానే శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులు బాగాల నవీన్ రెడ్డి, దొంగరి మహేందర్. దుంపల సంపత్, కమ్మగాని శ్రీకాంత్, వేల్పుల దేవరాజ్, పెనుగొండ అమరేందర్, ఎలబెల్లి యాకయ్య పాల్గొన్నారు.



## ప్రణాళికా బద్ధంగా డ్రైన్ లను శుభ్రం చేయాలి

## పోతన నగర్‌లో శానిటేషన్ తనిఖీల నిర్వహణ



**వరంగల్ ఎంజీఎం, జనవరి 10(జనంసాక్షి)** :ప్రణాళికా బద్ధం గా డ్రైన్ లను శుభ్రం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు.శనివారం బల్దియా పరిధి 11 వ డివిజన్ పోతన నగర్ ప్రాంతంలో నిర్వహిస్తున్న సానిటేషన్ గ్యాంగ్ వర్క్ ను మేయర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి సమర్ధవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరం లో డ్రైన్ లను శుభ్రం చేయడానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ను రూపొందించి అందుకు అనుగుణం గా షెడ్యూలు తయారు చేసి ,వారం రోజుల వ్యవధి అనంతరం మళ్లీ డ్రైన్ ను తిరిగి శుభ్రపరిచేలా ప్రణాళికలు ఉండాలని, శానిటేషన్ విధులను నిర్వహించడానికి వచ్చే క్రమంలో సిబ్బంది చేతి గ్లౌజులు విజిబుల్ జాకెట్ లు పి పి ఈ కిట్ లను వెంట తెచ్చుకోవాలని,సైడ్ కాలువ లను నిర్దేశిత సమయం లో శుభ్రపర్చాలని వారానికి ఒకసారి డ్రైన్ లను శుభ్రం చేసేలా ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ముందుకు వెళ్లాలని, డ్రైన్ లను శుభ్రపరచిన తర్వాత స్థానికులతో సంతకాలు తీసుకోవాలని మేయర్ అన్నారు .ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్, శానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ పాల్గొన్నారు.

# ఏఐఎఫ్‌డి ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

## రాష్ట్రంలో షీ టీమ్స్ పకడ్బందీగా అమలు చేయాలి

## ఇంతేజారగంజ్ ఎస్ఐ తేజ, అడ్వకేట్ అంకాల భాగ్యలక్ష్మి



**వరంగల్ ఎంజీఎం, జనవరి 10(జనంసాక్షి):**శనివారం రోజున కృష్ణ కాలనీ మహిళా జూనియర్ కళాశాలలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంతేజార్గంజ్ ఎస్సై తేజ గారు హైకోర్టు న్యాయవాది అంకాల భాగ్యలక్ష్మి హాజరయ్యారు. అనంతరం ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ కల్పించడంలో మేము ముందున్నామని, టీవీలలో సోషల్ మీడియాలో సెల్ఫ్ డబ్బా కొట్టుకుంటున్నారు తప్ప మహిళలకు రక్షణ కల్పించడంలో మాత్రం విఫలమయ్యారని అన్నారు. అదేవిధంగా మహిళలు ఇప్పుడిప్పుడే దేశంలో ఎదుగుతుంటే ఓర్వలేని వాళ్ళు వారిపైన అత్యాచారాలకు పాల్పడడం లైంగికంగా వేధించడం ఇలాంటివి జరుగుతున్నా కూడా నిమ్మకు నేర్తునట్టుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. మహిళలకు రక్షణ ఇవ్వకుండా ప్రచారాలకు వేలాది కోట్లు ఖర్చు పెడుతున్నాయి. యాడ్స్ పేరిట కోట్లాది కోట్లు టీవీలకు ముట్ట చెబుతున్నాయి తప్ప చట్టాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవడంలో ఏమాత్రం పని చేయడం లేదు అని అన్నారు. సినిమాలు, మీడియా యువతపై ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయన్నారు. వీటిని కట్టడి చేయడం లేకపోవడం వలన క్రైం రిపోర్ట్ లు ఎక్కువగా పెరుగుతున్నాయని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా తల్లిదండ్రులు చెప్పినట్టు వినాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్, కళాశాల ప్రిన్సిపాల్ శరదృతి, కళాశాల అధ్యాపక బృందం, ఏ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులు పవన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# యాజమాన్యంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ (బుజ్జన్న)



**శాయంపేట, జనవరి 10, (జనం సాక్షి)**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పై, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పై అసత్య వార్తలు రాసిన న్యూస్ 10 పత్రిక యాజమాన్యంపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ (బుజ్జన్న) డిమాండ్ చేశారు. ఇందుకుగాను శాయంపేట మండల కేంద్రంలో న్యూస్ 10 వ్రాసిన వార్తల ప్రతులను కాంగ్రెస్ నాయకులు శనివారం దగ్ధం చేశారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ న్యూ 10 పత్రిక యాజమాన్యం ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే పై తనపై అసత్య కథనాలు రాసి మనోవేదనకు గురి చేశారని ఆవేదన చెందారు. ఇందుకుగాను నిరసన తెలియజేసి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సాధారణ కేసులను నమోదు చేశారని అన్నారు. ఇప్పటికైనా న్యూస్ 10 పత్రికా యాజమాన్యం బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో పోలీసులు వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారమయ్యేంతవరకు శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారపల్లి వరదరాజు, మసికే కుమారస్వామి, రేణికుంట్ల సదయ్య, ముక్కెర ప్రేమ్ సాగర్, వినుకొండ శంకరాచారి, రంగు బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు



**శాయంపేట , జనవరి 10 ( జనం సాక్షి)** శాయంపేట మండలంలోని ఎం జె పి పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహనా సదస్సును ఏర్పాటు చేసి ఇందులో భాగంగా పిల్లలకు ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ , మరియు సీట్ బెల్ట్ ధరించడం, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడద్దు మరియు మద్యం సేవించి వాహనం నడపరాదు వంటి వాటిపై అవగాహన కలిగించడం జరిగింది. ఈ సదస్సులో పరకాల ఏసిపి. సతీష్ బాబు , శాయంపేట సీఐ రంజిత్ రావు , ఎస్సై పరమేశ్వర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్ అహంకారంగా మాట్లాడితే తరిమికొడతాం

- తెలంగాణ ప్రజలు ఓడగోట్టిన కేటీఆర్ కు సిగ్గు రాలేదు
- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**ఆత్మకూర్, జనవరి 10 (జనం సాక్షి):** తెలంగాణ ప్రజలు కేటీర్ కుటుంబాన్ని బి ఆర్ ఎస్ పార్టీని ఓడించి ఇంట్లో కూర్చోపెట్టిన కేటీఆర్ కి సిగ్గు రాలేదని అంకారపు మాటలు మాట్లాడితే తరిమికొడతామని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మాదాసి శ్రీధర్ హెచ్చరించారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలో నియోజకవర్గస్థాయి ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామిరెడ్డి,యూత్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,అలాగే సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున కేటీఆర్ డామ్ డామ్ అంటూ నిరసనలు తెలుపుతూ యూత్ మండల అధ్యక్షుడు తనుగుల సందీప్ అధ్యక్షతన కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం ముఖ్య అతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి మాదాసి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ కేటీఆర్ రాజకీయాల్లో నిలదీక్కుకోవడానికి వ్యక్తిగత దూషణాలకు దిగడం దురదృష్టకరమని ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేకనే ఇటువంటి చౌకబార్ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 80 శాతం సీట్లలో కాంగ్రెస్ పార్టీ గెలవటంతో కేటీర్ కు మతిభ్రమించిందని దుయ్యబట్టారు.రానున్న మున్సిపాలిటీ, ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీ సీట్లలో గెలుస్తుందని అన్నారు. వెంటనే కేటీర్ చేసిన అహంపూరిత మాటలను వెనక్కి తీసుకుని లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసనను ఉధృతం చేసి కేటీఆర్ ను తరిమికొడతామని హెచ్చరించారు.

ఈ యొక్క నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్,నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్లు ఎండి ఉస్మాన్ పాష,అచ్చ వర్ష, మచ్చ రాజేష్, మండలాల అధ్యక్షులు నల్ల సుధాకర్,అప్పం కుమారస్వామి, ఉపాధ్యక్షులు కొక్కరకొండ కిరణ్,సిలువేరు రాఘవ,మడిపల్లి రాజు,మంగ రాజు, సన్నీ, ఎండి ముజాహిద్,రతన్, వెంకటేష్, ప్రధాన కార్యదర్శిలు వినయ్, ప్రవీణ్, రాజేష్, శృజన్, ఖాసీం, అర్షం మురళీ కరీం,షరీఫ్, అమీర్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరన్న కల్యాణం కమనీయం

స్వామివారి కల్యాణానికి గతంలో ఎప్పుడూ లేనివిధంగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. అనంతరం కమాన్ ముందు ఏర్పాటు చేసిన త్రిశూల ప్లాంట్‌ను దేవదాయ శాఖ సహాయ కమిషనర్ రామాల సునీత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొజ్జపురి అశోక్ ముఖర్జీ,మాజీ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త, స్థానిక సర్పంచ్ సిద్ధిమల రమ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య, మండల యూత్ అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప,సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి,కొలుగూరి రాజు,ఆదరి రవీందర్, మారిశెట్టి కుమారస్వామి, పిడిచెట్టు కనకయ్య, సర్పంచ్ గద్ద కుమారస్వామి, హనుమాన్ ప్రసాద్ రెడ్డి, గజ్జల రమేష్, బొల్లంపల్లి రమేష్‌తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## విజ్ డమ్ ప్రీ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**నర్సంపేట జనవరి 10 (జనం సాక్షి) :** సంక్రాంతి పండుగ సందర్భంగా విజ్ డమ్ ప్రీ స్కూల్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు తెలుగు సంస్కృతి ఉట్టిపడే విధంగా దాని కనుగుణంగా చక్కని వేషధారణతో, అలంకరించుకొని ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా చిన్నారులు ధరించిన దుస్తులు, వేసిన ముగ్గులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది ఆధ్యాత్మికత, కుటుంబం, సంస్కృతిని కలిపే గొప్ప పండుగని, గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలు, ముగ్గులు, భోగి మంటలు, డూడూ బసవన్నల సందడి, వాటి సంప్రదాయాలతో ఈ పండుగ కళకళలాడుతుందని, ఉమ్మడి కుటుంబాల స్ఫూర్తిని, ఆత్మీయతను పెంపొందిస్తుందని వారు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా. మాట్లాడుతూ పంటలు చేతికి వచ్చే సమయం కావడంతో రైతులకు ఇది ఆనందాన్ని, సంపాదనను తెస్తుందని అందుకే అందరూ దీనిని పంటల పండుగ అని అంటారని పేర్కొన్నారు. చెడును విడిచిపెట్టి, మంచిని ఆహ్వానించడం, కొత్త శక్తితో ఉత్సాహంగా జీవించడం, దానధర్మాలు చేయడం, సంప్రదాయాలను పాటించడం ఈ పండుగ ముఖ్యాంశమని అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ఇన్చార్జి హారికలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరితా రాణి, దివ్య, మాధవి, రాధిక, స్వాతి, అఖిల, సౌజన్య, రవళి, సుజాత, రజనీ కుమారి, కళ్యాణి, శ్రీలత, భద్రయ్య లతోపాటు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు పాల్గొన్నారు.

# గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా నిరంతర కృషి

- ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలి
- గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం



**మరిపెడ జనవరి 10 (జనంసాక్షి) :** గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం అన్నారు. శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి గ్రామానికి వచ్చే ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు, కొమ్మలు, ముళ్ళపొదలను జేసిబితో తొలగించడంతో పాటు గ్రామంలో పారిశుధ్య పనులను ముమ్మరంగా చేపట్టి పిచ్చి మొక్కలు, సైడ్ కాలువలోని మట్టిని తొలగించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌతం మాట్లాడుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడంతో పాటు సుందరంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని తెలిపారు. గ్రామంలో తాగునీటి, వీధిలైట్లు, మురికి కాలువల శుభ్రత తదితర వంటి అంశాలపై మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు.చెత్తాచెదరాన్ని రోడ్లపై వేయవద్దని,వృథగా నీటిని రోడ్డుపై వదలకూడదని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొట్టి శ్రీను, పాక భిక్షం, శరత్, నరేష్, వెంకన్న, ఉప సర్పంచ్ వినోద్, కరుణాకర్, యాదగిరి, సోమయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రుద్ర జిన్నింగ్ మిల్లు పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్**




**కాటారం జనవరి 10 (జనం సాక్షి ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల పరిధిలో ఆయన మాట్లాడుతూ రుద్రా జిన్నింగు మిల్లులో దళారులు మిల్లు యాజమాన్యులు సీసీఐ అధికారులు కుమ్మక్కై రైతులకు నష్టం చేసే విధంగా కమిషన్ల కోసం తరువు పేరు మీద రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని , దాదాపు 5 కిలోల నుంచి పది కిలోల తరుగు తీస్తూ ఆరుకాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పంటకు అర్థం లేకుండా లాభం శూన్యం చేస్తున్నారని , అధికారులు మిల్లర్లు దళారుల జేబుల్లో మాత్రం ధనం అనే విధంగా అక్రమాలకు పాల్పడు ఉన్నారు . సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారికి వినతి అందజేసిన ఇప్పటివరకు ఇసుమంత కూడా విచారణ జరగ లేదు. దీన్ని బట్టి చూస్తే రైతుల పట్ల జిల్లా స్థాయి నుండి కింది స్థాయి అధికారుల వరకు ఎంత నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తున్నారు. అర్థమవుతుందని ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి రైతన్నకు కష్టం కలిగించకుండా రుద్ర జిన్నింగ్ మిల్లు పై సీసీఐ అధికారులపై సమగ్ర విచారణ జరిపి దళారులతో సహా అందరిపైనా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ యంత్రాంగం మీద నమ్మకం కలిగించే విధంగా చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజినీకాంత్, నాయకులు రాజేందర్, నవీన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఖబర్దార్ రామకృష్ణయ్యా!
# నీ ఇల్లును ముట్టడిస్తాం

పట్టుకుని నీవు తిట్టుతున్నావు కానీ ఖబర్దార్ కృష్ణయ్య. బీసీ సర్టిఫికెట్లు ఏ సంవత్సరం ఇచ్చినరు నీకు తెలుసా. నీ దగ్గరే ఏమన్నా ఆధారాలు ఉంటే బయట పెట్టు. ఎవడో చెప్పిన మాటలు పట్టుకొని నువ్వు ఆరోపణలు చేస్తే ఊరుకోం. నీవు ఒక్కనివే బీసీ సంఘానికి నాయకునివా .బీసీ నాయకులం మేము కాదా. నీకుచేతనైతే బీసీ కమిషన్ కలువు. జిల్లా కలెక్టర్ ను కలువు. కానీ నీ ఇష్టం వచ్చినట్టు శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేస్తే. కోరుకునేది లేదు. ఖబర్దార్ రామకృష్ణయ్య. నీ ఇల్లు ముట్టడిస్తాం. నీకు తగిన గుణపాఠం చెప్తాం. ఇప్పటికైనా నోరు దగ్గర పెట్టుకో అని హెచ్చరించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్ మాట్లాడుతూ. కృష్ణయ్య ఏమి సంబంధము లేని మంత్రిపై ఆరోపణలు చేయడం సరికాదని ఈ ప్రాంతంలో ఉన్న కొందరు బీసీ నాయకుల మెప్పు పొందడం కోసం నీకు చెబితే ఆ మాటలు విని నీవు మాట్లాడడం సరికాదని. అసలు నువ్వు ఎక్కడి వాడివి మా మంథని ప్రాంతానికి ఎప్పుడైనా వచ్చినావా నీ ముఖం కూడా చూడలేదు కానీ మా ప్రాంత ప్రజల్లో రాయలసీమ. తెలంగాణాలేక్క లొల్లులు పెట్టిస్తున్నావు కానీ నిన్ను తెలంగాణ నుండి బహిష్కరించడం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు. మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు. యూత్ నాయకులు. పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో మృతదేహం కేసు పరిశీలించిన డిసిపి కవిత



**భీమదేవరపల్లి, జనవరి 10 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామ శివారులో ఉన్న సమ్మక్క గుట్ట వద్ద రెండు రోజుల క్రితం గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటనపై డిసిపి సెంట్రల్ జోన్ కవిత శనివారం సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించి పోలీసు అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సంఘటన జరిగిన తీరును మృతదేహం లభ్యమైన పరిస్థితులను డిసిపికి ముల్కనూర్ ఎస్సై వివరించారు.ఈ కేసులో అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించాలని, పరిసర ప్రాంతాల్లోని ప్రజలను విచారించి కీలక సమాచారం సేకరించాలని డిసిపి కవిత సూచించారు.మృతుడి గుర్తింపు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని త్వరితగతిన ఛేదించాలని డిసిపి తెలిపారు.పోలీసు శాఖ పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టిందని కేసులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని ముల్కనూర్ ఎస్సై రాజు పేర్కొన్నారు.

# గుమ్మడి సోమయ్యకు ఘనంగా సన్మానం

- ఘనంగా సత్కరించిన అబ్బాయిగూడెం గ్రామస్తులు...



మంగపేట జనవరి 10 (జనంసాక్షి) : ఒక గిరిజన గ్రామంలో గిరిజన నిరుపేద కుటుంబంలో జన్మించి తన రాజకీయ ప్రస్థానంలో అంచలంచలుగా ఎదుగుతూ నేడు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గా గుమ్మడి సోమయ్య నియామకం కావడం ఎంతో సంతోషకరమని అబ్బాయిగూడెం గ్రామస్తులు తెలిపారు. మండలంలోని తిమ్మంపేట గ్రామపంచాయతీ పరిధిలోగల అబ్బాయిగూడెం గ్రామస్తులు శనివారం గుమ్మడి సోమయ్యకు సన్మాన సభను ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గుమ్మడి సోమయ్య ఒక మారుమూల ప్రాంతంలో జన్మించి తన ప్రస్తానం మొదటిలో మండల జడ్పిటిసిగా అనంతరం కమలాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచిగా పదవి బాధ్యతలను నిర్వహించారు. అనంతరం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా శాఖ అధ్యక్షులుగా కొనసాగుతున్న తరుణంలో రాష్ట్ర అధినాయకత్వం సోమయ్య పనితీరును పరిశీలించి ఇటీవల ప్రకటించిన పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ నియామకంలో గుమ్మడి సోమయ్య నియామకం కావడం మాకు ఎంతో సంతోషకరమని మా గిరిజన బిడ్డకు దక్కడం గర్వకారణమని గ్రామస్తులు కొనియాడారు. అనంతరం గ్రామస్తులు శాలువాలతో పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పూజారి సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ అధ్యక్షుడు చిన్నపల్లి రాంబాబు, సీనియర్ నాయకులు మారబోయిన గోవర్ధన్, నల్లెబోయిన లక్ష్మణ్, గ్రామస్తులు గొంది నారాయణ, యూత్ కోరేం మొగిలి, జబ్బ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అల్లోలను మర్యాదపూర్వకంగా కలిసిన బంగారు వర్తక సంఘ ప్రతినిధులు





నిర్మల్ రూరల్, జనవరి 10, (జనంసాక్షి) :నిర్మల్ మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని నూతనంగా ఏర్పాటైన నిర్మల్ పట్టణ వెండి, బంగారు వర్తక సంఘ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల సంఘ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన కోటగిరి అశోక్‌తో పాటు కార్యవర్గ సభ్యులు శాలువా, పులమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ సీసీ నైలు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సంఘం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. వెండి, బంగారు వర్తకుల సమస్యలు, వృత్తి అభివృద్ధికి అవసరమైన అంశాలపై అల్లోల ఇంద్రకరణ్ రెడ్డితో చర్చించారు. వర్తక సంఘం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని మాజీ మంత్రి హామీ ఇచ్చినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోటగిరి అశోక్, ప్రధాన కార్యదర్శి అదు ముళ్ల నర్సయ్య, వెగ్గలం ప్రవీణ్ కుమార్, కోనేరు నరేష్,చింతపండు పోశెట్టి, మంగళారపు పోశెట్టి, కొండాజీ చంద్రయ్య, పలువురు వర్తక సంఘ నాయకులు పాల్గొన్నారు.



## బస్ స్టాప్ వద్దా బస్సు ఆపాలని వినతిపత్రం

చెన్నూర్ జనవరి 10 (జనం సాక్షి) : చెన్నూర్ మండలం అంగ్రాజు పల్లి గ్రామపంచాయతి బస్ స్టాప్ వద్ద బస్సు ఆపాలని చెన్నూర్ బస్సు స్టాఫ్ కంట్రోలర్ రాజు కు శనివారం రోజున సర్పంచ్ పగే రాజమణి (సమ్మయ్య) వినతి పత్రం ఇచ్చినారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ అంగ్రజ్ పల్లి గ్రామం నుండి 20 గ్రామాల కు బస్సులు వెళ్తుంటవి కనీసం అంగ్రజ్ పల్లి బస్సు స్టాఫ్ వద్దా బస్సు అప్పకపోడం బాధాకరం ఉంది అన్నారు ఇకనైనా బస్సు ఆపాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ దేశీచనాల సుమలత వీరన్న పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణమే బీజేపీ విజయానికి పునాది

**ఏలేటి మహేశ్వర్ రెడ్డి**




నిర్మల్ బ్యూరో, జనవరి10,(జనంసాక్షి) శనివారం నిర్మల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అధ్యక్షతన నిర్వహించిన బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమంలో బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్ విజయాలకు బూత్ స్థాయి పటిష్టతే పునాది అన్న దృఢ విశ్వాసంతో ప్రతి బూత్‌ను చైతన్యవంతమైన కార్యాచరణ కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బూత్ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉండాలని మహేశ్వర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌ను కార్యకర్తల ఆధారంగా క్రమబద్ధమైన, బలమైన యూనిట్‌గా అభివృద్ధి చేసి ప్రజలతో నిరంతరం మమేకమై, పార్టీ విధానాలు మరియు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలతో నిత్య సంబంధం కొనసాగించడం, ప్రతి ఇంటికి పార్టీ విధానాలు చేరేలా వ్యవస్థీకృత పని విధానం అమలు చేయడం, బూత్ స్థాయిలో బాధ్యతాయుత నాయకత్వాన్ని నిర్మించడం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు యాతాళం చిన్నారెడ్డి, నల్లా రవీందర్ రెడ్డి, కరిపె విలాష్, జిల్లా కన్వీనర్ నల్ల రమేష్, కో-కన్వీనర్ మాదిరే శ్రీనివాస్, మమత, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## 10 వేల క్రికెట్ చెస్ కిట్ అందజేసిన కానిస్టేబుల్ కుమార్




స్టేషన్ ఘన్ పూర్, జనవరి 10 ( జనం సాక్షి ) : మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన యువకులు సంక్రాంతి పండుగ సందర్భంగా గతంలో స్టేషన్ ఘన్పూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన కానిస్టేబుల్ మసి కుమార్ శనివా రం తాటికొండ యువతకు 10 వేల విలువైన క్రికెట్ కిట్టు, చెస్ కిట్టు అందజేశారు. తాటికొండ చుట్టుపక్కల గ్రామాలు అయినటువంటి ఫతేపూ ర్,చిల్పూర్ గ్రామాలలో జరిగే క్రికెట్ క్రీడా ఉత్సవా ల సందర్భంగా గతంలో స్టేషన్ఘన్పూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించిన కానిస్టేబుల్ మసి కుమార్ ని సంప్రదించగా హనుమకొండలో10వేల రూపాయల విలువగల క్రికెట్ కిట్, చెస్ కిట్టు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా కానిస్టేబుల్ మసి కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం క్రికెట్,చెస్ కిట్ ల కోసం పదివేల రూపాయలు చేయడం జరిగిందని అన్నా రు. కార్యక్రమంలో తాటికొండ గ్రామానికి చెంది న యువకులు మారపాక ఎల్ల స్వామి,అనంతపు రం హరిప్రసాద్, మారపాక సందీప్, మారపాక నాగరాజ్ (ఎమ్ ఎన్ ఆర్ ),మారపాక శ్యామ్ తది తరులుపాల్గొని,స్వతహాగాక్రీడాకారుడైనటువంటి కుమార్ కానిస్టేబుల్ ఫోన్ చేసి అడగగానే క్రీడల పై మక్కువతో పదివేల రూపాయల క్రీడా సామా గ్రిని అందించడం జరిగిందని అన్నారు. ఈ సంద ర్భంగా కృతజ్ఞలు తెలియజేయడం జరిగింది.

## చైనా మాంజా అమ్మితే జైలు తప్పదు..

**వ్యాపారులకు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి కఠిన హెచ్చరిక..**



మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 10 (జనం సాక్షి) : సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని పర్యావరణానికి, ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతున్న నిషేధిత చైనా మాంజా విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు మహబూబాబాద్ టౌన్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు దుకాణాలు, గోదాములు, అనుమానాస్పద కేంద్రాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.

సంక్రాంతి అంటే పతంగుల పండుగ అయినప్పటికీ, చైనా మాంజా వాడకం వల్ల పక్షులు, జంతువులు మాత్రమే కాకుండా మనుషుల ప్రాణాలకు కూడా తీవ్ర ప్రమాదం ఏర్పడుతోందని టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. చైనా మాంజా అత్యంత ప్రమాదకరమైనదిగా గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం దీన్ని పూర్తిస్థాయిలో నిషేధించిందని ఆయన గుర్తు చేశారు.

నిషేధం ఉన్నప్పటికీ కొందరు వ్యాపారులు దొంగచాటుగా చైనా మాంజాను విక్రయిస్తున్నారని, అలాగే అవగాహన లేకుండా కొంతమంది ప్రజలు కొనుగోలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణ పరిధిలో ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా, గోదాముల్లో నిల్వ చేసినా, అక్రమ రవాణాకు పాల్పడినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని, అవసరమైతే జైలు శిక్ష కూడా విధిస్తామని హెచ్చరించారు. సంక్రాంతి పండుగను ఆసరాగా చేసుకుని ఇతర రాష్ట్రాల నుంచి రైళ్లు, బస్సులు, ప్రైవేట్ వాహనాల ద్వారా చైనా మాంజాను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో, ఆ మార్గాలపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చైనా మాంజా విక్రయాలు, నిల్వలు లేదా అక్రమ రవాణాపై ఎవరికి అయినా సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 లేదా మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్: 87126 56933 కు తెలియజేయాలని ప్రజలను పోలీసులు కోరారు.

## ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

పాలకుర్తి, జనవరి 10(జనంసాక్షి) మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన ఓ ఇంటిలో శనివారం రాత్రి పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి ఐదుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై పవన కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... నమ్మదగిన సమాచారం మేరకు, పోలీస్ సిబ్బందితో గ్రామానికి చెందిన తాంద్ర విశ్వనాద్, చిగురు కుమార్, లింగనబోయిన గోపాల్, ఎండి బాబు, ఎండి. మహబూబ్పాషా పేకాట ఆడుతుండగా పట్టుకొని రూ. 16 వేలు నగదు. 4 మొబైల్ ఫోన్లు, 4 మోటార్ సైకిళ్లను వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## డ్రైయినేజీని పరిశీలించిన నేషనల్ హైవే ఏఈ మధుసూదన్ రెడ్డి

స్టేషన్ ఘన్ పూర్,జనవరి10 ( జనం సాక్షి ) : చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాలలో అసం పూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులు పూర్తిచేయాలని ఇటీవల గ్రామ సర్పంచ్ ఇల్లందుల తిరుపతమ్మ ఆదేశాల మేరకు ఆమె సోదరుడు ఇల్లందుల సుదర్శన్ నేషనల్ హైవే అధికారులను కలిసి విన తి పత్రం ఇవ్వడం జరిగింది. ఇల్లందుల సుదర్శన్ వినతి పత్రంతో స్పందించిన నేషనల్ హైవే ఏఈ మధుసూదన్ రెడ్డి ఎన్ హెచ్ పరిశీలన, అసంపూ ర్తి నిర్మాణంలో ఉన్న డ్రెయినేజీని పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న డ్రెయినేజికి మరమ్మతు లు, నిర్మాణ పనులు పూర్తి చేయించి గ్రామ సమీ పంలో ఉన్న పోలీస్ పటేల్ వాగులోకి వెళ్లేవిధంగా చర్యలు చేపట్టెందుకు ప్రణాళిక రోపోంది దించనై నది.